తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వైకుంఠ ఏకాదశిన క్షతగాత్ర భక్తులకు దర్శనం



తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలేశుని ఆలయంలో వైకుంఠద్వార దర్శనం కోసం వచ్చి, టోకెన్లు అందు కునేందుకు క్యూలో వెళ్ళిన భక్తులు తొక్కిసలాటలో 52మందివరకు క్షతగాత్రులయ్యారు. ఎంతో భక్తితో, పవి త్రంగా వచ్చిన 52మంది భక్తులు క్షతగా త్రులై కోలుకున్న వారందరికీ శుక్రవారం ఉదయం తిరుమల ఆలయ అధికారులు చక్కటి దర్శనం చేయిం చారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, ఆలయ వర్గా లు దగ్గరుండీ వీరందరికీ ప్రత్యేక దర్శనం కల్పించారు. వీరందరినీ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మరీ దగ్గరుండి ప్రైవేటు బస్సుల్లో తిరుపతినుండి వారివారి స్వగ్రామాలకు పంపారు.

## అంతరిక్షంలో అనుసంధానం... దగ్గరైన ఉపగ్రహాలు



శ్రీహరికోట (తడ), జనవరి 10 ప్రభాతవార్త: అంతరిక్షంలో స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం రెండో సారి వాయి పడింది. గురువారం ఉదయం ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రక్రియ చేపట్టాలని భావించారు. అయితే మరోసారి ఈ కార్యక్రమం వాయిదా వేశారు. ఇప్పటికీ రెండుసార్లు ఈ డాకింగ్ పరిశోధన వాయిదా పడింది. ప్రస్తుతానికి ఉపగ్రహా లను దగ్గరకు చేర్చడంలో శాస్త్రవేత్తలు సఫలమైనట్లు తెలుస్తుంది. 500 మీటర్ల నుండి 225 మీటర్ల దగ్గరకు ఈ రెండి ఉపగ్రహాలు చేరువయ్యాయి. ఈయితే ఈ రెండు ఉపగ్రహాలు వీటి కలయిక జాప్యం అవుతుంది. వేగం నియంత్రించి అనుసంధానం చేసే అవకాశం ఉంది. రెండు ఉపగ్రహాలు క్షేమంగా ఉన్నాయని ఆందోళన చెందాల్సి న అవసరం లేదరి ఇస్రో వర్గాలు అంటున్నాయి. ఈ నెల పదకొండున ఈ కీలక కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉన్నట్లు కొందరు చెప్తున్నారు.

## బంగారురథంపై బంగారుదేవుడు



తిరుమల,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి : వైకుంఠ ఏకాదశి పర్వదినాన శుక్రవారం ఉదయం శ్రీదేవిభూదేవి సమేతుడైన మలయప్పస్వామి బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుంచి బయలుదేరింది. శ్రీదేవిభూదేవి మలయప్పస్వామివారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరించారు. బంగారురథంమీద కొలువుదీరి ఊరేగిన మలయప్పను దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతుల య్యారు. స్వర్ణరథోత్స వంలో పెద్దజీయంగారు,చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, అనంతపురం డిఐజి షిమోషిబాజ్ పేయి,ఆలయ అధి కారులు, మహిళ ఉద్యోగులు, బోర్డు మెంబర్లు పాల్గొన్నారు. అర్చకులు, మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.





# సామాన్యుడిదే వైకుంఠద్వారం

తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి: పవిత్రమైన వైకుంఠద్వారాలు విశేషపూజాదికార్యక్రమాలతో శుక్ర వారం వేకువజామున తిరుమల వెంకన్న ఆలయంలో తెరచు కున్నాయి. టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు ,వేదపండితుల వేదమంత్రోచ్చరణ, ప్రత్యేక పూజలతో ఆలయంలోని ఆనందనిలయం సమీపాన ఉన్న మోక్షమార్గం వైకుంఠద్వారం తెరిచి భక్తులకు దర్శనం కల్పించారు.

**-ఈ ఏడాది కూడా భిన్నంగా!:**

ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాల్లో లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకుని భారీగా గోవింద మాలలు ధరించి గోవిందనామాలతో తిరుమల మారుమోగేది. భక్తులకు టిటిడి అధికారులు సకల సౌకర్యాలు కల్పించేవారు. అయితే గత ఏడాది నుంచి పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పించడం, పరిమితం గానే ఆన్‌లైన్‌లో దర్శనాలకు అనుమతించడంతో భక్తులు సరాసరి రోజుకు 70వేలమందికి మించి రావడానికి వీలులేదు.

### భక్తులకు ప్రశాంత దర్శనం

**-సామాన్యభక్తులకు ప్రాధాన్యత: అదనపు ఈఓ**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు సామాన్య భక్తులకే వైకుంఠద్వార దర్శనాలు ప్రాధాన్యతనిస్తున్నామని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. నిర్ణీత సమయం ప్రకారమే ఉదయం 8గంటలకు సర్వదర్శనం ప్రారంభించామన్నారు. ఈ రోజు దర్శన స్లాట్ బుక్‌చేసుకున్న భక్తుల కు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించామని ఆయన తెలిపారు.

**-ఆకట్టుకున్న రంగనాథస్వామి అలంకారం:**

వైకుంఠ ఏకాదశిన కలియుగవైకుంఠాన్ని జిఎన్‌సి కూడలి నుండి ఆలయం వరకు శోభాయమానంగా విద్యుద్దీపాలు నిలిచాయి. విద్యుద్దీపాలంకరణలో శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవి, దేవతామూర్తులు భక్తులకు కన్నులపండువగా నిలిచాయి. ఆలయం లోపల పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కాణిపాకంలో నేత్రపర్వంగా ఉత్తరద్వార దర్శనం





కాణిపాకం, జనవరి 10 ప్రభాతవార్త: ముక్తిని ప్రసాదించే వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీదేవి, భూదేవి పెరియదేవి సయిత శ్రీవరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం ఉత్తరద్వార దర్శనం నేత్రపర్వంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయంలో శ్రీదేవి, భూదేవి సయిత శ్రీవరదరాజ స్వాముల వారి మూలవిరాట్‌లకు వేకువజామున 3 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు పరవస్తు శ్రీనివాస భట్టాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సయిత శ్రీవరదరాజ స్వాముల వారి ఉత్స వమూర్తులను పవిత్రమైన ఉత్తరద్వారం వైపు వుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయం కిక్కిరిసింది. ఇదిలా వుండగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా వరదరాజ స్వామివారి ఆలయాని న్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సయిత శ్రీవరదరాజ స్వాముల వార్లకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, దంపతులు, ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ప్రధాన ఆలయం నుండి పట్టువస్త్రాలను, పూజా సామాగ్రిని ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్ళి వరదరాజ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులకు సమర్పించారు. వీటిని ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.ఇదిలా వుండగా ప్రధాన ఆలయంలో శ్రీవిఘ్నేశ్వర యువజనసంఘం వారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున పలువురు ప్రముఖులు కాణిపాకం ఆలయ దర్శనార్థం తరలిరావడం గమనార్హం. అలాగే వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం ఉదయం నుండి రాత్రి వరకు కిక్కిరిసింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబుల ఆధ వ్ర్యంలో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

**ఘనంగా గ్రామోత్సవం**

వైకుంఠ ఏకాదశి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు శుక్రవారం ఉదయం గ్రామోత్స వంను అత్యంత ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఉదయం ఉత్తర ద్వారా దర్శనం కల్పించిన అనంతరం అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్స వమూర్తులను ప్రత్యేకపల్లకిపై వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు బాలాజినాయుడు, అర్చకులు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

### ఉత్తర ద్వార దర్శనం

## సర్వశుభాలకు నిలయం

శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంలో వెలసిన ప్రసన్నవరదరాజస్వామి ఆలయం శుక్రవారం వైకుంఠ ఏకాదశి స ందర్భంగా భక్తులతో కిట కిట లాడింది.శైవ క్షేత్రంలో వెలసిన ఒకే ఒక ఆలయం ప్రసన్న వరదరాస్వామి ఆలయం. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంకు అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఇఓ టి.బాపిరెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి సూచనలతో ఏర్పాట్లు చేపట్టారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల్లో భక్తి భావం ఉట్టిపడేటట్లు రామసేతు వంతెన నుంచి ఆలయం వరకు నె హ్రూవీధి వరకు చక్కగా విద్యుత్ స్థంభాలకు అరటి చెట్లతో ముస్తాబు చేశారు. కాగా ఉత్తర ద్వార దర్శనంను ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకుఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం కోసం క్యూలైనను రూపకల్పన చేశారు. ఆలయానికి వెళ్ళుదారి ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకల్ని నిషేధించారు. ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు.ద్విచక్రవాహనాలతో నెహ్రూవీధి పొడవునా పార్కింగ్‌తో నిండింది. అయితే ఎవరికి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను నియమంత్రించారు. ఇక వరదరాజస్వామి ఆలయం దారి పూల ముస్తాబులతో సువాసనలతో గుబాళించింది. ఉదయం నుంచి ఉత్తరద్వారం దర్శనానికి గంటల తరబడి నిరీక్షించారు. కాగా ప్రసన్న వరదరాజస్వామి దర్శనం తరువాత శ్రీదేవి,భూదేవి సమేత వైకుంఠనాధుని భక్తులు మనసారా దర్శించుకున్నారు. వైకుంఠ ద్వారాల్ని చక్కగా తీర్చి దిద్దారు. స్వామి అమ్మవార్ల ముస్తాబులు ఇట్టే భక్తుల్ని ఆకట్టుకుంది.ఇక్కడ పూజారి శ్రీనివాసాచార్యులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల్ని అందించారు. ఇక పలు స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు ప్రసాదాల్ని ఉచితంగా అందించారు.

## ఏనుగుల దాడిలో పంట నష్టం

బంగారుపాళ్యం, జనవరి 10 ప్రభాతవార్త:



బంగారుపాళ్యంలోని అటవీ సమీప గ్రామమైన కెవిఎన్ కండ్రిగ నందు ఏనుగుల దాడుల వల్ల రైతులకు తీవ్ర పంట నష్టం వాటిల్లింది. గురువారం రాత్రి ఏనుగుల గుంపు అటవీ ప్రాంతం నుండి పంట పొలాల వైపు వచ్చాయి. గ్రామానికి చెందిన శంకరయ్య, నాగభూషణం, దేవేంద్ర, గురుమూర్తి అనే రైతులు పండించిన వరి, టమోటా, అరటి, మామిడి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఈ మేరకు బాధిత రైతులు పంట నష్టంపై అటవీశాఖ, రెవెన్యూ అధికారులకు వినతి చేశారు. విఆర్‌ఓ సోమశేఖర్ గ్రామానికి వెళ్ళి జరిగిన పంట నష్టం పరిశీలించి పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదికలు అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

## చేదు ఘటనలు పునరావృతం కాకూడదు

**-నిర్లక్ష్యంపై ఎవరినీ వదలిపెట్టం**

**-అత్యవసర సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**



తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతిలో మొన్నజరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టక రమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. మృతుల కుటుంబసభ్యులకు ,క్షతగాత్రు లైన బాధితులకు పరిహారాన్ని శనివారం ఉదయం వారివారి ఇళ్ళకు బోర్డు సభ్యులందరూ వెళ్ళి అందజేస్తామని ప్రకటించారు. సిఎం హామీతో శుక్రవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులతో అత్యవసర సమావేశమయ్యారు. దాదాపు అర్ధగంటకుపైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఘటనకు కారణమైన వారిని ఎవరినీ ఉపేక్షించబోమని అన్నారు.

## రేపు జిల్లా పర్యటనకు సీఎం చంద్రబాబు

**- పర్యాటన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నాని**

తిరుపతి కలెక్టరేట్, జనవరి 10 ప్రభాతవార్త



ఏపీ సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఆదివారం తిరుపతి జిల్లాలో పర్యటిం చనున్నారని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ ్వర్ తెలిపారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకుని తిరుపతి పట్టణంలో ఏజీ అండ్‌పీ గ్యాస్ వారి కార్యక్ర మంలో ఈనెల 12న సీఎం నారా చంద్రబాబు పాల్గొం టున్న నేపథ్యంలో సీఎం కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్వర్‌రావు, జేసీ శుభం బన్సల్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, సంబంధిత అధకారులతో కలిసి సీఎం పర్యటించే ప్రదేశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు స్థానిక కలెక్టరేట్ మిని సమావేశ మందిరం నందు కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేస్తూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి, జిల్లా సివిల్ సప్లై అధికారులు రాజు, ఎస్‌ఈ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీలో చిరుత కదలికలు

తిరుపతి విద్య జనవరి 10 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం లో చిరుత కదలికల నూ ప్రత్యేకముగా అమర్చిన 10 కెమెరాల ద్వారా గుర్తించినట్టు ఫారెస్ట్ అధికారులు ఎఫ్.ఆర్.ఓ సుదర్శన్, వన్యప్రాణి జీవశాస్త్రవేత్త సౌజన్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడునూ కలిసి చిరుత ఉనికిని నిర్ధారించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు వర్సిటీ ఉన్నతాధికారులకు అనేక సూచనలు చేస్తూ ప్రధానంగా వర్సిటీలో రాత్రి ఒంటిగంట సమయంలో జంటలు జంటలుగా తిరుగుతున్నారనీ, క్యాంటీన్ల వద్ద ఆహార వ్యర్థాల నిర్వహణ సరిగా లేదని, అందువలన కుక్కల సంఖ్య పెరిగి ఉందన్నారు. వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు, పాదాచారులు, వర్సిటీ లోకి వచ్చే బయటి వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలనీ, ముఖ్యంగా రాత్రి 8 తర్వాత ఉదయం ఏడు వరకు వర్సిటీలో జంటలుగా కూడా తిరగకూడదు, కూర్చోకూడదు అన్నారు. దీని కొరకు సెక్యూరిటీని పటిష్టం చేయాలన్నారు. చిరుతలు తనకన్నా చిన్న సైజు కలిగిన జంతువులను, కుక్కలను, జింకలను, ఆవులు,గేదెల నూ ఆహారంగా తీసుకెళుతుందన్నారు. వర్సిటీలో కుక్కల బెడద కూడా చిరుతకు మంచి అవకాశం అన్నారు, కనుక వ్యర్థ ఆహార పదార్థాల నిర్వహణను క్యాంటీన్ ల వద్ద, హాస్టల్లో వద్ద విధిగా పాటించాలన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**డ్వాక్రామహిళలకు 17.94కోట్లుచెక్కు పంపిణీ**

**మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**



పెద్దపంజాణి,జనవరి10,ప్రభాతవార్త: మహిళలు ప్రభుత్వంఅందించే ప్రభుత్వ పథకాలను సద్వినియోగంచేసుకుని మహిళలు ఆర్థికంగాఎదగాలని మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సూచించారు. శుక్రవారం పెద్దపంజాణిలో జరిగిన పలుకార్యక్రమాల్లో ఆయనపాల్గొని ప్రసంగించారు.స్థానిక మహిళాసమాఖ్య కార్యాలయంవద్ద జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంఅభివృద్ధి చెందుతుందన్నారు.మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యేలా తమప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అంచెలంచలుగా అమలు చేస్తుందన్నారు.రాష్ట్రఅభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములుకావాలనేది సిఎం చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు.ఈ సందర్భంగా మండలంలోని 1053మంది డ్వాక్రామహిళలకు 17.94కోట్లచెక్కును పంపిణీచేశారు.అంతకుముందు బసవరాజుకండ్రిగ గ్రామంలో రైతులు నిర్మించుకున్న గోకులంషెడ్లను ఆయన ప్రారంభించారు.గోకుంషెడ్లనిర్మాణంలో పెద్దపంజాణి మండలం జిల్లాలోమెదటిస్థానం నిలవడంపట్ల ఆయన హర్షంవ్యక్తంచేస్తూ అధికారులను రైతులను అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డివారి విజయ్‌భాస్కర్ రెడ్డి,ఎంపీపీ రెడ్డెప్ప,మాజీ ఎంపిపి మురళీకృష్ణ,టిడిపి నాయకులు ఆనంద్,చలపతి,మురహరిరెడ్డి,సుదాకర్ రెడ్డి,రోజారెడ్డి, నాగరాజురెడ్డి,శ్రీరాములు,రామకృష్ణ,భానుప్రతాప్ రెడ్డి,జె.శంకర,ఏ.రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సకలం శుభం-వైకుంఠద్వార ప్రవేశం

**-వెంకన్న ఆలయంలో ప్రశాంతంగా దర్శనం**







తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు ఆగమోక్తంగా శుక్రవారం వేకువజామున 1.30గంటలకు తెరచుకున్నాయి. వేదపండితుల వేదమంత్రోచ్చరణ, ప్రత్యేక పూజలతో ఆనందనిలయం సమీపాన ఉన్న వైకుంఠద్వారంలో ఉదయం 8గంటలకే సామాన్యభక్తులను అనుమతించడంతో ఆనందంతో పరవశులయ్యారు. పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో ముందుగా వైకుంఠ ఏకాదశి మొదలవడంతో ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టిక్కెట్లు జారీచేయడంతో రోజుకు 70వేలమంది భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది. ప్రోటోకాల్ ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం 3.45గంటలకు మొదలుపెట్టారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఐపిఎస్. ఐఏఎస్ అదికారులు వారివారి కుటుంబంతో దర్శనం చేసుకున్నారు. ఇక నేటి నుండి ఆయా రోజుల్లో దర్శన టిక్కెట్లు, టోకన్లు కలిగిన భక్తులు సమయానికి తిరుమలకు చేరుకుని దర్శనం చేసుకోవాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు కోరారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం.. ఆలయాలు కిటకిట



**కుప్పం, జనవరి 10 ప్రభాతవార్త** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని కుప్పంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయాల్లోని వైకుంఠ వాకిలి ప్రవేశం చేశారు. మండలంలోని శ్రీ బేటరాయస్వామి ఆలయం, లక్ష్మీపురం శ్రీ వరదరాజస్వామి ఆలయం, కనమనపల్లి శ్రీ శ్రీనివాసస్వామి ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు వైకుంఠ వాకిలి దర్శనం కల్పించారు. సాయంత్రం దాకా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

**శాంతిపురం :** మండలంలో వైకుంఠ ఏకాదశి పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. దండికుప్పం కొండపై గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, రాళ్లబూదుగూరు శ్రీ కోదండరామాలయం, శ్రీ వెంకటేశ్వరాలయం, కెనమాకులపల్లి లక్ష్మీనారాయణస్వామి ఆలయం, కడపల్లి శ్రీ తిమ్మరాయస్వామి ఆలయాల్లో భక్తులకు వైకుంఠ వాకిలి దర్శనం కల్పించారు.

## బిఆర్‌డి ఆస్పత్రిచే తిమ్మరాజపురంలో ఉచిత వైద్యశిబిరం

శాంతిపురం, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాజపురం గ్రామంలోని శ్రీ తిమ్మరాయస్వామి ఆలయం వద్ద శుక్రవారం కుప్పం బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు నాలుగు వందల మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత పేదల కోసమే ఈ తరహా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ డా॥ సురేష్‌బాబు కోరారు. కుప్పం ప్రాంతంలో మరిన్ని శిబిరాలు చేపడ్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డా॥ మండవ హరిత, డా॥ హేమంత్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరమహంస యోగానందలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**శాంతిపురం, జనవరి 10 ప్రభాతవార్త** స్థానిక శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే సంక్రాంతి పండగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. దక్షిణ భారతాదిలో సంక్రాంతి పండగల నిర్వహణపై వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతోఅలరించారు. అందమైనరంగవల్లులనుతీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని సేవలో అడిషినల్ డీజీపీ

**కాణిపాకం, జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్ర అడిషినల్ డీజీపి హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరెంటెంట్ శ్రీధర్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారివెంట జిల్లా ఎస్పీ రాజశేఖర్ రాజు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో పలువురు ప్రముఖులు

**కాణిపాకం, జనవరి 10 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పండుగ పర్వదినం సందర్భంగా శుక్రవారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఈమేకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ చావలి సునీల్, ఏపీ రాష్ట్ర ఉప లోకాయుక్త పి.రజనీ, పత్తికొండ, సింగనమల శాసనసభ్యులు కె.ఈ.శ్యాంకుమార్, బంగారు శ్రావణిలు కుటుంబసమేతంగా వేర్వేరుగా దరి ్శంచుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెంటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం రైల్వే స్టేషన్‌లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి



**కుప్పం, జనవరి 10 ప్రభాతవార్త** కుప్పం, జోలార్ పేట రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనుల్లో భాగంగా ఈనెల 19వతేది నుంచి ఫిబ్రవరి 8 వతేది వరకు చెన్నై – బెంగళూరు మార్గంలో రైళ్లను చాలావరకు రద్దు చేసిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను రైల్వే ఉన్నతాధికారులు చేపట్టాలని దక్షిణ పశ్చిమ రైల్వే డివిజనల్ మేనేజర్ అమిత్‌కుమార్ సింహోకు మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తదితరులు కలిసి వినతిపత్రం అందించారు. కుప్పంలో రైళ్ల నిలుపుదల లేకపోవడ ంతో స్థానికులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రత్యామ్నాయంగా గుడుపల్లె, మల్లానూరు రైల్వే స్టేషన్లలో రైళ్ల నిలుపుదలకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై డిఆర్ఎం స్పందిస్తూ ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్ సోమశేఖర్, నేతలు శివతేవర్, వేణు, గిరి, జలపతి పాల్గొన్నారు.

## టిటిడి పాలకమండలి తప్పిద

**పాలసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త:** తిరుమల–తిరుపతి దేవస్థానం పాలకమండలి వైకుంఠ ద్వార దర్శనం నిమిత్తం టోకన్ల జారీ విషయంతో చేసిన తప్పిదంతో దేవదేవుడిని వైకుంఠ ఏకాదశి నాడు దర్శించుకోవడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ఆరు మంది భక్తుల ప్రాణాలు గాలిలో కలసిపోయాయని కాంగ్రెస్ జిడినెల్లూరు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ జి.రమేష్‌బాబు అన్నారు. ఈ విషయంపై శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిటిడి పాలకమండలి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా భక్తుల పట్ల చూపిన నిర్లక్ష్యం క్షమించరాని నేరమన్నారు. ఈ ఘటనకు ముఖ్య కారకులైన టిటిడి ఛైర్మన్ సత్వరం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిటిడి అధికారులపై వేటు వేయాలని డిమాండ్ చేశారు.

## జాగ్రత్తగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం

**పాలసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని పాలసముద్రం పిహెచ్‌సి డాక్టర్ మోహన్‌కృష్ణ అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం డాక్టర్ మోహన్‌కృష్ణ పిహెచ్‌సిలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 40 మంది గర్భిణీ స్త్రీలు హాజరైతే అందులో 8 మంది గర్భిణీ స్త్రీలు హైరిస్క్ కేసులుగా గుర్తించి వీరికి ప్రత్యేకంగా వైద్య సేవలు, లాబోరేటరీ పరీక్షలు నిర్వహించారు. సిహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ మురళీ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 600 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

పాలసముద్రం, జనవరి 10 ప్రభాతవార్త:

పాలసముద్రం ఎస్ఐ చిన్నప్పరెడ్డి తన సిబ్బందితో కలిసి శుక్రవారం మండలంలోని బాలకృష్ణాపురం పంచాయతీ ఆలివేలు మంగాపురం గ్రామ సమీపంలో రెడ్డికుంట కాలువ వద్ద సుమారు 600 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు. ఎస్ఐ చిన్నప్పరెడ్డి సిబ్బందితో కలిసి నాటు సారా తయారు చేస్తున్న వారికి పట్టుకోవడానికి వెళ్ళారు. అయితే పోలీసులు వస్తున్న విషయం గ్రహించిన సారా తయారు చేస్తున్న వ్యక్తి అరుణాచలం అక్కడి నుండి పరారీ అయ్యాడు. అక్కడ సిద్ధంగా వున్న 600 లీటర్ల నాటు సారా ఊటను పోలీసులు ధ్వంసం చేశారు. అనంతరం అరుణాచలంను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పూతలపట్టు జూనియర్ కళాశాలలో ముందసు సంక్రాంతి సంబరాలు



**పూతలపట్టు, జనవరి 10, ప్రభాతవార్త** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తుగా ప్రిన్సిపాల్ వి. రమేష్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి విశిష్టతను వివరిస్తూ తమ సోమ జ్యోతిర్గ మయ అనే ఉపనిషత్ వాక్యకి సరైన రూపం సంక్రాంతి అని పుణ్యకాల ప్రారంభ దినమే సంక్రాంతి అని సూర్య కాంతియే సమ్యక్ కాంతి అన్నారు. ఉపాధ్యాయులు జీవి సత్యనారాయణ మాట్లాడుతూ దక్షణాయనంలో చివరి రోజు భోగి అని శ్రీ మహావిష్ణువు వామనుడిగా బలి చక్రవర్తిని అణచివేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

పలమనేరు, జనవరి 10, ప్రభాతవార్త:

పలమనేరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ చాముండేశ్వరి ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు 2024–25 నిధులు వినియోగం, 2025–26 నూతన పనులకు నిధుల వినియోగంపై ఏర్పాటు చేసిన సమావేశంలో తాగునీటి సరఫరా, మురుగు నీటి కాలువల నిర్మాణం, రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, మున్సిపల్ పార్కుల నిర్వహణ తదితర అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమణా రెడ్డి, పలు శాఖల అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమస్యలపై కమీషనర్‌కు వినతి

**పలమనేరు, జనవరి 10, ప్రభాతవార్త:** వార్డు సచివాలయ సిబ్బంది వారి సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డికి వినతి పత్రం అందిజేశారు. ఈ సందర్భంగా పలమనేరు ఏపి ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, వార్డు సచివాలయం సిబ్బంది మాట్లాడుతూ సంక్రాంతి పండుగలలో విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒక్కరోజు సెలవు కావాలన్నా మున్సిపల్ కార్యాలయం వద్ద సుమారు రెండు గంటలు వేచి ఉండాల్సి ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కమీషనర్ సంక్రాంతి పండుగలలో స్థానిక సిబ్బంది అందుబాటులో ఉంటే చాలని, ఒక్క రోజు సెలవు కోసం తమ వరకూ రాకుండా చర్యలు తీసుకుంటామని, అత్యవసర పరిస్థితులలో తప్ప మిగిలిన సమయంలో సిబ్బందికి పనిభారం పెట్టమని హామీ ఇచ్చారు. జిల్లా గ్రామ వార్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమణ, ఎపి ఎన్జీఓ జాయింట్ సెక్రటరీ హైదర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరగొండలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

తవణంపల్లె, జనవరి 10 ప్రభాతవార్త:



మండలంలోని అరగొండ శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పండుగ పర్వదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో శ్రీసీతా లక్ష్మణ సమేత కోదండ రాములుస్వాముల వారి మూలవిరాట్‌కు ఉదయం ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను ఉత్తర దిక్కుకు అభిముఖంగా అధిరోహింపజేసి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరిగి ఆలయంలో సత్యనారాయణ వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే మండలంలోని తవణంపల్లె శ్రీకోదండరాములు స్వామి ఆలయం, టి.పుత్తూరు శ్రీకోదండరామస్వామి ఆలయంలో కూడా వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఐరాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**ఐరాల, జనవరి 10 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి వేడుకలను శుక్రవారం మండలంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని పొలకల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్వామి, అమ్మవార్లను ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహజంచిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పాల్గొనా న్నరు.

## గణనాధుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, జనవరి 10 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి శెట్టి శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యా దలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సూపరెండెంట్‌లు వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, ఐరాల తహశీల్దార్ మహేష్ కుమార్‌లతో పాటు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న మహిళకు ఆర్థికసాయం

కుప్పం, జనవరి 10 ప్రభాతవార్త



కుప్పం కొత్తపేటకు చెందిన ప్రేమ అనే తెదేపా మహిళా కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో ఈమెకు కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ కమిటీ సభ్యుడు కె.కన్నన్ తనవంతుగా ఆర్థిక సాయాన్ని అందించారు. ప్రమాదవశాత్తు ప్రేమ యొక్క కాలు ఎముక చిట్లిపోయి నడవలేని స్థితిలో ఉందన్న విషయం తెలుసుకుని ఆమె వైద్య ఖర్చుల నిమిత్తంతనవంతుసాయంఅందించామనిఆయనతెలిపారు. బాధితురాలు కన్నన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీవరదరాజస్వామిని దర్శించుకున్న జడ్పీచైర్మన్



**కుప్పం, జనవరి 10 ప్రభాతవార్త** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష్మీపురంలోని శ్రీ వరదరాజస్వామి ఆలయాన్ని జడ్పీచైర్మన్ శ్రీనివాసులు దంపతులు దరి ్శంచుకున్నారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని వైకుంఠ వాకిలి ప్రవేశం చేశారు. కార్యక్రమాల్లో శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులు, రాష్ట్ర నేత ఈశ్వర్, దాసేగానూరు సర్పంచ్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వైభవంగా మాంచాలమ్మ కళ్యాణం

వెదురుకుప్పం, జనవరి 10 ప్రభాతవార్త :



వెదురుకుప్పం గ్రామంలో వెలసిన గ్రామదేవత మాంచాలమ్మకు వైభవంగా కళ్యాణం నిర్వహించారు. సందర్భంగా అమ్మవారికి యర్రసాని మమతఢిల్లీ రెడ్డిలు వెండి తోరణం, కవచాలు బహుకరించారు. వైకుంఠ ఏకాదశి పురష్కరించుకుని ఆలయం శుద్ధి చేసి చలువ పందిరిలు వేసి పూలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పురోహితులు అమ్మవారి మూలవిరాట్, ఉత్సవమూర్తులకు వివిధ అభిషేకాలు, కైంకర్య పూజలు చేపట్టారు. అమ్మవారిని వెండి కవచాలు. పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలతో ముస్తాబు చేసి అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణ, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి మాంగళ్యాదారన చేయించారు. అమ్మవారికి 25 వేల రూపాయాల విలువైన మంగళసూత్రం, వెండికవచాలు బహుకరించిన మమత ఢిల్లీ దంపతులకు ఆలయ నిర్వహక మండలి సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జ్ఞానకొండా రెడ్డి, నీరజా రాధా కృష్ణారెడ్డి, బుజ్జి భాస్కర్ రెడ్డి, దేవివరదా రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, పుత్తూరు పురంధర్ రెడ్డి, అమ్మణి పెద్ద బత్తయ్య, అమృతాఈశ్వర్, పూజారిణి నాలమ్మ, పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఆసియా విజేత భావనకు అభినందనలు తెలిపిన గ్రామస్థులు



**వెదురుకుప్పం, జనవరి 10 ప్రభాతవార్త :** గ్లోబల్ ఆసియా 2025 విజేతగా నిలిచిన భావనను శుక్రవారం పాతగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా యువత ఉపాధ్యక్షులు చంద్రబాబు రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కత్తరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని పాతగుంట గ్రామంకు చెందిన గోపికృష్ణారెడ్డి కుమార్తె భావన చిన్నతనం నుంచి మోడల్ రంగంలో ఆశక్తితో ముందుకు వెళ్ళడంతో పట్టుదలతో లక్ష్యం చేరుకునే క్రమంలో ఆమె గ్లోబల్ ఆసియా 2025 విజేతగా నిలిచి పాతగుంట గ్రామం కీర్తిని రాష్ట్రం దేశం దాటి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాతగుంట ఉపసర్పంచ్ గురుమూర్తి రెడ్డి, స్థానికులు తిరుపాల్ రెడ్డి, రమణా రెడ్డి, శంకర్ రెడ్డి, గంగి రెడ్డి, వినాయక, బాలాజీ నాయులు, జానకి తదితరులు పాల్గొన్నారు.

## నజరైతు మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**చౌడేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త** రైతు, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీయే కూటమి తేదేపా ప్రభుత్వ ధ్యేయమని మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి, యువనేత మాది రాజు ప్రదీప్‌రాజులన్నారు. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రారంభించారు. కాగతి పంచాయతీ మర్రిమాకులపల్లిలో ముస్లిం సోదరుల కోసం షాదీమహల్‌కు భూమి పూజ చేసిన గువ్వల రమేష్‌రెడ్డి తన సొంత నిధులు రూ. లక్షను విరాళంగా అందించారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులచే నిర్మించిన గోకులంషెడ్లను ప్రారంభించారు. ఎంపిడిఓ లీలామాధవి, పశువైద్యాధికారి పవన్‌కుమార్, ఉపాధి ఎపిఓ చిన్నరెడ్డెమ్మ, తేదేపా నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, శ్రీధర్‌రాజు(గిరి), జన్నే సుబ్రమణ్యంనాయుడు(సుబ్బు), పంజానిపల్లి బాబునాయుడు, విజయ్‌భాస్కర్‌రెడ్డి, అడవి రమణ, ముస్లిం మైనార్టీ సోదరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశిన కిక్కిరిసిన వైష్ణవాలయాలు

చౌడేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త



ధనుర్మాసం వైకుంఠ ఏకాదశిన మండలంలోని వైష్ణవాలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి. సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండపై టిటిడి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. శ్రీలక్ష్మీనరసింహస్వామి, క్షేత్ర పాలకుడు ప్రసన్న ఆంజనేయస్వామిలను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. స్థానిక కమలాంజనేయస్వామికి ప్రధానార్చకుడు వశిష్టాచార్యులచే ప్రీతిపాత్రమైన ఆకుపూజగావించారు. అగ్రహారంలో రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామికి అర్చకుడు ఆనందాచార్యుల ఆధ్వర్యంలో విశేషాభిషేకం పూజలు నిర్వహించారు. నడింపల్లి, కరణంవారిపల్లి తదితర గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి.

## కూటమి నాయకులచే గోకులం షెడ్లు ప్రారంభం



**పుంగనూరు రూరల్, జనవరి 10, ప్రభాతవార్త** గోకులం షెడ్లను ప్రారంభించిన టీడీపి జనసేన నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పాడి రైతుల కొరకు ఉపాధి హామీ పథకం ద్వారా గోకులం షెడ్లను నిర్మించుకున్న పాడి రైతులకు 2,30,000 రూపాయల నిధులను కేటాయిం చారు. కార్యక్రమాలలో పుంగనూరు మండలం మోదుగుల పల్లి గ్రామపంచాయతీ, పూజగనిపల్లె నందు నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించిన పుంగనూరు మండల అధికారులు తోపాటు టీడీపి జనసేన అధ్యక్షులు మాధవ్ రెడ్డి, విరూపాక్ష, సివి రెడ్డి, జిల్లా కార్యదర్శి పగడాల రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నా రాయల్, జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల సేవలో సుకుమార్ బాబు

పుంగనూరు, జనవరి 10, ప్రభాతవార్త



పుంగనూరు పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్దలతో వెలక పూజను గోవిందు గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి యేడు నిర్వహించే విధంగా సాయంత్రం పుంగనూరు పట్టణం పుర విధుల్లో 500 మంది మాల ధరించిన స్వాములు భక్తి శ్రద్దలతో అయ్యప్ప ఇరుముడి తలన పెట్టుకొని అయ్యప్ప భజనలు చేస్తూ శబరిమలై జ్యోతి దర్శన యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణం లోని స్వామి భక్తులుపెద్ద ఎత్తున భక్తులకు రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ బాబు, పాత్రికేయుల కలిసి అయ్యప్ప తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణి చేశారు.

# తిరుపతి డివిజన్

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

తిరుపతి హెల్త్, జనవరి 10 ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి సందర్భంగా వికృతమాల శ్రీ సంతాన సంపద శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా వైకుంఠ ఏకాదశి సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా జనసేన నేత, ఆలయ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరులు పసుపులేటి వెంకట ప్రసాద్, పసుపులేటి శివ ప్రసాద్, స్థానిక ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో సంక్రాంతి సంబరాలు

తిరుపతి విద్య, జనవరి 10 ప్రభాతవార్త:

స్థానిక కరకంబాడి రోడ్ లో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండగ అంటే పల్లె వాతావరణం, పాడిపంటలు, భోగి మంటలు, రంగవల్లులు గుర్తుకు వస్తాయి అని కళాశాల డైరెక్టర్ .మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మాట్లాడుతూ తెలుగు పండుగల సంస్కృతి, సంప్రదాయాలు అందరికి తెలియచేయాలి అనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం అందరూ కలిసి సంక్రాంతి సంబరాలు కళాశాలలో జరుపుకుంటున్నాం అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్.మన్నెం.రామిరెడ్డి, డైరెక్టర్స్.మన్నెం రామసుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒరూరులో గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**విజయపురం, జనవరి 10 ప్రభాతవార్త:** మండలంలోని ఒరూరులో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ గోకులం షెడ్డుని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నాయకులు దశరథరాజు, శివలింగం, రవిచంద్రారెడ్డి, సుధానాయుడు, పరందామనాయుడు, బాలయ్య, చందు, ఆనందనాయుడు, ఆర్ముగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస కార్యక్రమంపై ఏపిఎంలకు శిక్షణ

తిరుపతిరూరల్, జనవరి10 ప్రభాతవార్త:

తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో వయోజన విద్యాశాఖ, వెలుగుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉల్లాస కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతిరూరల్ ఎంపిడిఓ సమావేశ మందిరంలో ఏపిఎం నాగేశ్వరావు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్‌బాబు మాట్లాడుతూ నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్ది, డిజిటల్ లిటరసీ, ఫైనాన్సియల్ లిటరసీ అవగాహన కల్పించారు. ఎంపిడిఓ రామచంద్ర మాట్లాడుతూ మహిళలు ఎక్కడ కూడా నగదు లావాదేవీలు చేయకుండా డిజిటల్ లావాదేవీలు చేయాలన్నారు. వయోజన విద్యాధికారి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచన మేరకు స్వచ్ఛంధ విద్యా వాలంటీర్లచే అక్షర వెలుగు పుస్తకంపై శిక్షణ ఇవ్వడంతో పాటు చదవడం, రాయడం నేర్చుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్‌డిఏ విజయ, చంద్రబాబు, వయోజన విద్యా సూపర్ వైజర్లు, జిల్లాలోని ఎపిఎంలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ ఉన్నతకి సోపానం

### -సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

తిరుపతి విద్య జనవరి 10 ప్రభాత వార్త:




క్రమశిక్షణతో కూడిన విద్యుతో పాటు దేశభక్తిని అలవర్చుకుని ప్రతి విద్యార్థి సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలని సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. వెరిటాస్ సైనిక్ స్కూల్ వెరిటాస్ ఉత్సవ్ పేరిట తలపెట్టిన ఐదవ వార్షికోత్సవం రెండు రోజులు వేడుకలు మహతి కళాక్షేత్రంలో ఘనంగా మొదటి రోజు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వార్షిక వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం అంటే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అని ఈ విలువలను విద్యార్థులు పాటిస్తూ భారతదేశ ఖ్యాతిని ఇమిడింప చేయాలన్నారు. ఎంతో ఉన్నత విలువలతో విద్యార్థులను తీర్చేదిద్దుతున్న విరిటాస్ స్కూల్ యాజమాన్యం కి అభినందనలు తెలిపారు. దేశం కోసం, జాతి కోసం నిరంతరం శ్రమించిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఎదుగుతూ తమ జీవితాలను సాఫల్యం చేసుకోవాలన్నారు. పాఠశాల ఛైర్మన్ డాక్టర్ శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యాల సాధన లక్ష్యంగా తీర్చిదిద్దుతూ వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. డైరెక్టర్ శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం 17 మందితో ఆరంభమైన పాఠశాల నేడు 1600 మంది విద్యార్థులతో విజయపథంలో నడిపించడం సంతోషకరమన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎన్ డి ఏ టీచింగ్ తో పాటు ప్లస్ వన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి ఆర్ ఎస్ చక్రవర్తి, అదనపు డైరెక్టర్ సందీప్ రెడ్డి, సిజిఎం ఖాన్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ నాగార్జున, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్జీఓ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

**చిత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త:** జిల్లా ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరిలు కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిస్కరించారు. జిల్లా ఎన్జీఓ సంఘ అధ్యక్షులు రాఘువులు, ప్రధాన కార్యదర్శి రఘులు ఎన్జీఓ సంఘ నాయకులతో కలిసి శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాథరిలను కలిశారు. జిల్లా ఎన్జీఓ సంఘ నాయకులు, చిత్తూరు తాలుకా ఎన్జీఓ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

బంగారుపాళ్యం, జనవరి 10 ప్రభాతవార్త:

మండల పరిధిలో వైభవంగా వైకుంఠ ఏకాదశిని గురువారం జరుపుకున్నారు. నలగాంపల్లి గ్రామ సమీపం దేవరకొండపై వెలసిన కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఉదయం నుండి స్వామి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఎన్‌పి వెంకటేశ్వరచౌదరి, మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ జయచంద్రనాయుడు, మాజీ సర్పంచ్ సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే మొగిలి వెంకటగిరిలో వెలసిన శ్రీ కోదండరామాలయంలో వైకుంఠం పూజలు ఘనంగా చేపట్టారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శీరిష్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రమైన వైష్ణవ ఆలయాలు

సోమల, జనవరి 10, ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమల సమీపంలో వెలసిన పరుస వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ, ఆవులపల్లి లో అతి ప్రాచీన ఆలయమైన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లివంద పంచాయతీలోని ఎగువ పల్లి, కమ్మపల్లి, బురుజు పల్లిలోని వైష్ణవ ఆలయాలు హరినామ స్మరణతో మార్మోగాయి. కందూరులోని వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. సూరయ్య గారి పల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వైకుంఠ ద్వార దర్శనం పులకించిన భక్త జనం

వడమాలపేట, జనవరి 10 ప్రభాతవార్త:

వడమాలపేట మండలం అప్పలాయగుంటలోని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినంతో పులకించారు. టీటీడీ అధికారులు తాత్కాలికంగా వైకుంఠ ద్వారం ఏర్పాటు చేశారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధానఅర్చకులు సూర్యకుమారాచార్యులువేకువ జామున తిరుప్పావై పాశురాలను పఠించారు. వేకువ జామున అర్చకులు నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. స్వామివారితో పాటు ఉభయ దేవేరులకు శుక్రవార అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉభయ దేవేరులతో ప్రసన్న వెంకటేశ్వరుడు తిరుచ్చి వాహనం అధిరోహించి మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వీపేట2: వైకుంఠ ద్వారంలో వెళుతున్న భక్తులు

## వైభవంగా శ్రీదేవి భూదేవిసమేత వైకుంఠ నాథ స్వామివారి మహోత్సవం

**కేవీబీ పురం, జనవరి 10 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీరాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబిగ స్వామి అమ్మవారి ఆలయ ధర్మకర్త మండలి మాజీ చైర్మన్, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీకన్వీనర్ కోలా ఆనంద్ ఆధ్వర్యంలో శుక్రవారం తన సొంతగ్రామమైన కాట్రపల్లిలో వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాథ స్వామివారికి బ్రహ్మోత్సవాలు పూజారులు మిశ్ర వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అనంతరం పుష్పాలంకరణతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాథ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పురవీధుల్లో కోలాహలంగా కోలాటాలు, నృత్యాలు సంకీర్తనలు నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా ప్రజలకు దర్శనాలతో ఊరేగించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, తేజోభారత్, ఆలయ జనార్ధన్, కమిటీ వ్యవస్థాపకురాలు కోలా విశాలక్ష్మి, గ్రామ పెద్దలు గోవర్ధన్, రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్, గవర్ల కృష్ణయ్య, అసెంబ్లీ పార్టీ కో-కన్వీనర్ సుబ్రహ్మణ్యంరెడ్డి, కుప్పప్రసాద్, పట్టణ అధ్యక్షులు హరీష్‌రెడ్డి, కృష్ణయ్య, సజ్జా హరీష్, కోనేటి అయ్యప్ప, చెందు, కనపర్తి రవితేజ, శ్రీధర్, ఈశ్వరయ్య, గిరిధర్, సాయి, బిందుకుమార్, గాలి రమేష్‌నాయుడు, నాని, చిరంజీవి, కోలా మురళి, వెంకటగిరి హరి, సిద్ధు శ్రీనివాస్, కిషోర్‌రెడ్డి, కుమార్, కాట్రపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై ఉచిత అవగాహన సదస్సు

తొట్టంబేడు, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో జిటిడబ్యుపిఎస్‌లో శుక్రవారం శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ అండ్ రీసెర్చ్ టాటా ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో నోటి క్యాన్సర్ సమస్యలపై, రొమ్ముక్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానికులకు ఉచితంగా బిపి, షుగర్, స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. పైన పేర్కొన్న సమస్యలతో ఎవరైనా గ్రామీణ ప్రజలు బాధపడుతున్నట్లయితే అలాంటి వారికి టాటా ట్రస్టు ఉచితంగా వైద్య సేవలను తిరుపతి నగరంలోని అలిపిరి జూపార్కు సమీపంలో ఉన్న స్వీకార్ క్యాన్సర్ హాస్పిటల్‌లో అతి తక్కువ ఫీజుతో ప్రముఖ వైద్యులు చేత వైద్యసేవలు అందిస్తున్నామని కార్యక్రమ కోఆర్డినేటర్ రెడ్డికుమారి తెలిపారు. అవగాహన సదస్సులో డా.సాయిపూజ, పిహెచ్‌ఎన్ సంపూర్ణమ్మ, సూపర్‌వైజర్ ధనమ్మ, ఎఎన్‌ఎం సుధ, ఎంఎల్‌హెచ్‌పి భారతీ, డాక్టర్ వెంకయ్యబాబు, డా.వినిత, డిఈఓ మహేంద్ర మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగలు మన సంప్రదాయాలకు నిలయాలు

శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతవార్త



విక్రమ్ విద్యాసంస్థల్లో భాగంగా ఉన్న విక్రమ్ నెక్స్ట్ జెన్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకల గురించి నేటి తరం చిన్నారులకు అవగాహన కల్పించేందుకు యూరోకిడ్స్ విక్రమ్ నెక్స్ట్ జెన్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను తెలియజేసే విధంగా ముగ్గులు, వివిధ కులవృత్తులను తీర్చిదిద్దారు. అనంతరం భోగి మంటలు వేసి సంక్రాంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో విక్రమ్ విద్యాసంస్థల డైరెక్టర్ డా.జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ మునిలక్ష్మి, ప్రిన్సిపల్ బి.ఉమాదేవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోశాలల నిర్మాణానికి అంకురార్పణ

రేణిగుంట జనవరి 10 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విశేషమైన కృషితో రేణిగుంట మండలంలో 26 గోశాలల నిర్మాణాలకు అనుమతి లభించింది. రేణిగుంట, వెంకటాపురం తదితర పంచాయతీల్లో ఒక్కొక్క గోశాలకు 2,30,000 రూపాయల వ్యయం తో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గోశాలలను శుక్రవారం పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సంక్రాంతి వైభవంలో భాగంగా ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని టిడిపి శ్రేణులు పొగడ్తలతో ముంచెత్తారు. కార్యక్రమంలో ఏ.పి. ఓ.జ్యోతి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మొహబాషా, రేణిగుంట మండల ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, టిడిపి సీనియర్ నేత కన్నన్ రెడ్డి, నవాబ్,టిడిపి యువ నేత జగదీష్, కిరణ్, చైతన్య, దినేష్, బాబు మహిళా నాయకురాలు మేరీ తదితరులు అన్నాసంపల్లె గోశాల ప్రారంభోత్సవంలో టిడిపి నేత నాదమున్ రెడ్డిపాల్గొన్నారు.

## సంత శుభ్రం



**రేణిగుంట జనవరి 10 ప్రభాతవార్త** రేణిగుంట వారపు సంత, సంత పరిసరాలను పంచాయతీ కార్యదర్శి మణి తమ సిబ్బందితో శుక్రవారం శుభ్రం చేయించారు. గత కొంతకాలంగా సంత,సంత పరిసరాలు వ్యర్థాలతో నిండిపోయి అవి బాగా కుళ్ళి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ మార్గంలో నడవాలంటే ముక్కులు మూసుకోవాల్సిందే. దుర్గంధం గాలి వాటాన్ని బట్టి ఇటు బజారు, అటు సిబిఐడి కాలనీ వరకు వ్యాపించేది. ఇక ఆ వ్యర్థాల్లో వరాహాలు, గ్రామ సింహాలు పొర్లాడితే చెప్పడానికి మాటలు చాలవు. ఈ సమాచారం ఈనోట ఆనోట ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో అధికారులను శుభ్రం చేయాల్సిందిగా ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి తమ సిబ్బందితో సంత తో పాటు సంత పరిసరాలను శుభ్రం చేయించారు.

## కులమతాలకతీతంగా వైకుంఠ ఏకాదశి...

రేణిగుంట జనవరి 10 ప్రభాతవార్త



రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద సిద్ధి వినాయక టాక్సీ డ్రైవర్లు ఓనర్ల యూనియన్ కుల మతాలకతీతంగా శ్రీ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మండపంలో శ్రీ వైకుంఠనాథుడైన శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఫోటోను ప్రతిష్టించి సద్ బ్రాహ్మణుల చేత విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి సమర్పించిన ప్రసాదాలను అన్న సంతర్పణ రూపంలో వడ్డించారు. కార్యక్రమంలో రేణిగుంట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ సందీప్ కుమార్, యూనియన్ అధ్యక్షులు ప్రకాష్, షంషీర్, యూనియన్ నేతలు మొహమ్మద్, పార్థసారథి, విలియమ్స్, నందమూరి రాజా, రవి, చెన్నై, బాబులు, ప్రదీప్, మస్తాన్, నజీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఇలా ఉండగా రేణిగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి బాలాజీ సేవా సమితి ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. ఉభయ దేవేరులతో స్వామి వారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి దర్శనం చేసుకొని భక్తులు తన్మయత్వం చెందారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

సత్యవేడు, జనవరి 10 ప్రభాతవార్త:



సీజనల్‌వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా సత్యవేడు వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి మోహన్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పుదుకుప్పం గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగమణి అధ్యక్షతన దాసుకుప్పం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్‌యూనిట్ అధికారి మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందు వల్ల సీజనల్‌వ్యాధులు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా విష జ్వరాలు, జలుబు, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల బారిన ప్రజలు పడే అవకాశం ఉందన్నారు. తదనంతరం సబ్‌యూనిట్ అధికారి మోహన్ ఎంపీహెచ్‌వో సుబ్రహ్మణ్యం, ఆరోగ్య సిబ్బందితో కలసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి నిరుపయోగంగా ఉన్న టైర్స్, ట్యూబ్, కుండీ, కొబ్బరి చిప్పలు వంటివి పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విస్తరణ అధికారి తరుణాక్షరెడ్డి, పంచాయతీ సెక్రటరీ మాధవి, ఏఎన్‌ఎం సుమలత, ఎంఎల్‌హెచ్‌పీ మహాలక్ష్మి, పలువురు వర్కర్లు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ మహిళా సంఘంలో చెరుకుల సుగుణవతి యాదవ్‌కు చోటు

**తిరుపతి హెల్త్, జనవరి 10 ప్రభాతవార్త :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య తిరుపతికి చెందిన చెరుకుల సుగుణవతియాదవ్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శిగా ప్రకటించారు. ప్రెస్‌క్లబ్‌లోశుక్రవారం ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతలను తప్పకుండా బీసీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, హక్కుల కోసం పోరాటాలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్యకు, సంఘం పెద్దలు, సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థి దశలో క్రీడలు భాగం కావాలి .

**తిరుపతి విద్య జనవరి 10 ప్రభాత వార్త:** విద్యార్థి దశలో అకడమిక్ విద్యతో పాటు క్రీడలు భాగం కావాలని ఎస్వీ వెటర్నరీ వర్సిటీ వీసీ జేవీ రమణ అభిప్రాయపడ్డారు. గత ఐదు రోజులగా ఎస్వీ వెటర్నరీ కళాశాల ప్రాంగణంలో జరిగిన 13వ వెటర్నరీ అంతర్ కళాశాలల సౌత్ జోన్ క్రీడా సాంస్కృతిక పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలుకు ఛాంపియన్ ట్రోఫీలు,బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెటర్నరీ వర్సిటీ క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడా మైదానాలను మరింత అభివృద్ధి చేసి అందుకు కావలసిన మౌలిక సదుపాయాలను అందించడంలో ముందుంటుందన్నారు. పోటీలలో భాగంగా తిరుపతి ఎస్వీ వెటర్నరీ కళాశాల విద్యార్థులు బాల్ బ్యాడ్మింటన్, షటిల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, బాస్కెట్ బాల్, చెస్వీ భాగాలలో ప్రతిభ చూపి ఓవరాల్ చాంఫియన్స్ నిలిచారు. ఈ కార్యక్రమంలో పరిశోధక సంచాలకులు శ్రీలత, డీన్ డాక్టర్ వీరబ్రహ్మయ్య, వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతిరామయ్య, డైయిరీ కళాశాల డీన్ డాక్టర్ నాగేశ్వరరావు, పీడీలు, అధ్యాపకులు, పలు కళాశాలల నుంచి విచ్చేసిన క్రీడాకారులు పాల్గొన్నారు

## థాయిలాండ్ వర్సిటీతో మహిళా వర్సిటీ ఎంఓయూ

తిరుపతి విద్య జనవరి 10 ప్రభాత వార్త:



థాయిలాండకు చెందిన ప్రిన్స్ ఆఫ్ సొంగ్లా వర్సిటీతో తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీ పలు అంశాలపై ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఈ మేరకు శుక్రవారం వర్సిటీలో థాయిలాండ్, మహిళా వర్సిటీ సంతకాలు చేసిన ఒప్పందపు పత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వీసీ వి ఉమ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ఫ్యాకల్టీ మార్పిడి, పరిశోధన ప్రాజెక్టులు, సెమినార్లు, వర్క్ షాపుల విషయంలో పరస్పర సహకారం కోరుతూ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

## అభయవెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు

శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ముక్కోటి దేవతలు వెలిసారా అనే అనుభూతి కల్గుతుంది. ఒక సారి కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట గురుదక్షిణామూర్తి దర్శనంతో ప్రారంభమౌతుంది. పసిడి కాంతులీనే ఆలయంలో అడుగుపెట్టినప్పటి నుంచి బయటి ప్రపంచాన్ని మరిపించే విధంగా దేవతల దర్శనాలు ఉంటాయి. ఈ నేపధ్యంలో స్వామి వారి ధ్వజమస్థంభం పక్కన తూర్పు అభిముఖంగా వెలసిన వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం ఉంది. ఈ విగ్రహం స్వామి వారి కుడి చేయి పైకి అభయమిస్తున్నట్లు ఉంటుంది. కాబట్టి ఇక్కడ స్వామికి అభయ వెంకటేశ్వరుడుఅని పిలుస్తారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ ఏడాది స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇఒ టి.బాపిరెడ్డి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు ఏర్పాటు చేసారు. ఇక్కడ భక్తులు విశేషంగా హాజరై పూజలు జరిపారు.

## సంక్రాంతి సంబరాల్లో జానపద కళలకు ప్రాధాన్యత

శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని కొత్తపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం నుంచి ప్రారంభమయ్యే సంక్రాంతి సంబరాలనుజయప్రదం చేయాలని నేతాజీ కళావేదిక ఆర్గనైజర్ భాస్కర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా నెహ్రూవీధిలోని శ్రీరాముల మందిరం వద్ద శుక్రవారం 'సంక్రాంతి సంబరాల కరపత్రాలను ఆవిష్కరించి పంపిణి' చేసారు. భారత దేశం తెలుగు సంప్రదాయాలకు పెట్టింది. పేరు. ఈ జానపద కళల్లో భరత నాట్యం, కూచిపూడి పండరి భజన కోలాటం, తాళం, ఏకపాత్రాభినయాలు నిర్వహించుటకు వేదిక నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమాల్లో హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు నెల్లూరుజయరామయ్య, దగ్గోలు సురేంద్రబాబు, చందూ, కళావేదిక ఆర్గనైజర్ భాస్కర్‌రెడ్డి, రామచంద్రయ్య, వల్లమ కన్నయ్య ముదిరాజ్, కుంట్రాపకుమోహన్‌రావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 13న ఆరుద్ర: శివయ్యకు వేడి నీళ్ళ అభిషేకం

శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మనక్షత్రం ఆరుద్రకు సంబంధించి ఈ నెల 13న ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామి అమ్మవార్లకు వేడినీళ్ళతో అభిషేకం నిర్వహిస్తామని ఇఒ టి.బాపిరెడ్డి శుక్రవారం వివరించారు. భోగిపండగ రోజు ఆరుద్ర రావటం అరుదని ఈ ఏడాది వచ్చిందని తెలిపారు. ఆ రో జు స్వామి మూల విరాట్టుకు ముందు ఉద్దిపిండి లింగం ఏర్పాటు చేసి అభిషేకిస్తారన్నారు. ఈ అభిషేక దర్శనం మహాశివరాత్రిలో 13వ కాలాభిషేకంతో సమానమని చెబుతున్నారని ఇఒ వివరించారు. తరువాత నటరాజస్వామికి అభిషేకాలు నిర్వహిస్తామని వివరించారు.

## తొండమాన్‌పురం వెంకటేశ్వరుని సన్నిధికి పోటెత్తిన భక్తులు

*శ్రీకాళహస్తిరూరల్, జనవరి 10 ప్రభాతవార్త*



శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఏర్పాట్లును పర్యవేక్షించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు. ఆమె అర్చకులు, ఆలయాధికారులు చర్చించి వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం ఏర్పాటు చేసారు. .ఆమెతో పాటు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు, శేఖర్‌రెడ్డి, విశ్వేరరెడ్డి ఉన్నారు. ఆలయాధికారులు డెప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, టెంపుల్ ఇన్సెపెక్టర్ రవి రెడ్డి సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, అర్చకులు బాబూ స్వామి, రమణస్వామిలు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

**ఊరందూరులో . . .** కాగా శ్రీకాళహస్తీశ్వరుని ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామంలో వెలసిన చెన్న కేశవ స్వామి ఆలయంలో ఉదయం అభిషేకం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. కాగా నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించారు.

## శివయ్య సేవలో రాజగోపుర నిర్మాణ దాత

శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎన్నో సేవలందించిన దాత నవయుగ కన్‌స్ట్రక్షన్స్ అధినేత చింతా విశ్వేశ్వరరావు కుటుంబసభ్యులతో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి దక్షిణ గోపరం వద్ద ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, పిఆర్‌ఓ రవిలు స్వాగతంపలికారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## పండగల పట్ల చిన్నారులకు అవగాహన కల్గి ఉండాలి:

శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త



పసి వయస్సు నుంచి చిన్నారులకు పండగలకు సంబంధించి అవగాహన కల్గి ఉండాలని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూధనరెడ్డి అన్నారు. చిన్నారులకు రంగులు, పండగలకు సంబంధించి అవగాహన కల్గించుటకు తాము ప్రయత్నిస్తున్నామని వివరించారు. శుక్రవారం పాఠశాల అవరణలో 'భోగి మంటలను' వేసారు.

## గ్రామాలు అబివృద్ధి చేయడం టిడిపి ప్రభుత్వం లక్ష్యం



**నింద్ర,జనవరి 10 ప్రభాతవార్త :** గ్రామాలు అబివృద్ధి చేయడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆరూరు వడ్డీ ఇండ్లకు 12.80లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, కైపాకం బస్‌షెల్టర్ 2.50లక్షలు, కైపాకం దళిత వాడకు 18.80లక్షలతో సిసి రోడ్డు, అత్తిమాంబాకం గ్రామానికి 6.80లక్షలతో నిర్మించిన సిసిరోడ్డు, 1.80లక్షలతో మినీ గోకులం షెడ్డును, నెట్టేరి దళితవాడలో 2.30లక్షలతో గోకులం షెడ్డులకు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రారంభత్సవం చేసారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అద్వానంగా మారిన గ్రామీణరోడ్లును భాగు చేసే చర్యలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. అలాగే ప్రతి పాడి రైతులకు 2.30 లక్షలు వెచ్చించి పశువులు సురక్షితంగా సేద తర్చడానికి మిని గోకులం షెడ్డులను నిర్మిస్తుందన్నారు. మండల టిడిపి అధ్యక్షులు పేరం వెంటేశ్వరరావు, నాయకులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వెంకటేశ్వర్లు చౌదిరి, ధశరధవాసు, చిట్టిబాబు, మురళీ నాయుడు, రవినాయుడు, రెడ్డివారి భాస్కర్‌రెడ్డి, బాబుయాదవ్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతవార్త**

పట్టణంలోని గోపాలవనంలో ఉన్న విశ్వభారతీ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలలోసంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. కరస్పాండెంట్ శోభ, హెచ్‌ఎం శ్రీధర్‌ల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వచనాలను అందించారు. అనంతరం ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

# తిరుపతి డివిజన్

## ఎట్టకేలకు దిగివచ్చిన పాకాల గ్యాస్ యాజమాన్యం

పాకాల, జనవరి 10, ప్రభాతవార్త



పాకాల మండలంలో 30 సంవత్సరాలుగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ గ్యాస్ ఏజెన్సీ ఇప్పుడు సిలిండర్ 839 రూపాయల కోసమే అదనపు బాదుడుకు కాలం చెల్లింది. మండలంలోని ప్రముఖ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం ఎట్టకేలకు నేలకు దిగివచ్చి అసలు ధరకు 839 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశారు. గత ముప్పై ఏళ్లుగా సిలిండర్ల పై వసూలు చేసిన ఏజన్సీ ఇప్పుడు వినియోగదారులపై అదనపు బాదుడుతప్పింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి వారి ఎన్నో పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు ప్రముఖ గ్యాస్ ఏజెన్సీ వారు స్థానిక పొగతోట వీధిలో శుక్రవారం వినియోగదారులు అందరికీ ఎనిమిది వందల ముప్పై తొమ్మిది రూపాయలకే నిర్ణీత గ్యాస్ సిలిండర్ బరువుతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి పాకాల మండల అధ్యక్షుడు పాతగుంట ముని ప్రభాకర్ ఉమ్మడి చిత్తూరు డివిజన్ అధ్యక్షుడు కలికిరి నారాయణస్వామి కి అభినందనలు తెలిపారు.

## ఎస్వీయూలో శ్రీవారిని దర్శించుకున్న డాక్టర్ తిప్పారెడ్డి..

తిరుపతి విద్య జనవరి 10 ప్రభాత వార్త:



ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద టీటీడీ నిధులతో నిర్మించబడిన జ్ఞానపద శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల అధినేత, ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ ఆర్ తిప్పారెడ్డి దర్శించుకున్నారు. తిప్పారెడ్డి గతంలో ఈ ఆలయానికి దాదాపు 8 లక్షల విలువైన గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. ఈయన వెంట ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నారాయణ గౌడ్ ఉన్నారు.

## పుదిపట్ల ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో...ఉత్తరద్వారా దర్శనం

*తిరుపతిరూరల్, జనవరి 10 ప్రభాతవార్త:*



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతిరూరల్ పుదిపట్ల శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లు చేసారు. పుదిపట్ల గ్రామ సర్పంచ్ బడి సుధా యాదవ్ ఆధ్వర్యంలో శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం సుగంధ ద్రవ్యాలు వెదజల్లే పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. సహజసిద్ధ ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు నూతన అనుభూతితో పులకించారు. పుణ్యఫలమైన ఏకాదశి రోజున శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ బడి సుధా యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి పర్వదినం నాడు భక్తులకు సహజసిద్ధ ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడి రవీంద్రయాదవ్, భక్తులు పాల్గొన్నారు.

## నేడు తిరుపతిలో ఏపీ ఎలక్ట్రిసిటీ బీసీ ఎంప్లాయిస్ సభ-2025 క్యాలెండర్ ఆవిష్కరణ

- విజయవంతం చేయాలని ఆర్.కృష్ణయ్య పిలుపు



**తిరుపతి హెల్త్, జనవరి 10 ప్రభాతవార్త :** తిరుపతిలో శనివారం ఏపీ ఎలక్ట్రిసిటీ బీసీ ఎంప్లాయిస్ సభ జరగనుందని, బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీల జాతీయ నేత ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటాలు చేస్తున్నా నేటికి కూడా బీసీ సమస్యలను ఏ ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. స్థానిక తిరుచానూరులోని ఎస్‌ఎస్‌బీ కల్యాణమండపంలో ఏపీ స్టేట్ బీసీ ఎంప్లాయిస్ 19వ మహాసభ-2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు పాల్గొన్నారు.

## కల్యాణ వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తజనసందోహం

**చంద్రగిరి, జనవరి 10 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం పోటెత్తిన భక్తజనసందోహం స్వామి వారి దర్శన భాగ్యంతో పరవశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తమ ఆరాధ్యదైవం శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువజాము నుండే ఆలయం వెలుపల బారులు తీరారు.



తిరుపతి దుర్ఘటన దృష్ట్యా ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాద్, సూపరింటెండెంట్స్ మునిబాలకుమార్, వల్లంశెట్టి రమేష్‌బాబు, రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ డి.మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ పర్యవేక్షణలో భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తనీయక ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అదేవిధంగా భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా డిఎస్పీ ప్రసాద్, సిఐ సుబ్బరామిరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐలు అనిత, రవీంద్రనాద్, యర్రావారిపాళ్యం ఎస్ఐ ఎర్రిస్వామి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల రాకపోకలను దారిమళ్ళించి, సమర్ధవంతంగా సేవలందించారు.

## పదేళ్ళుగా పడకేసిన అభివృద్ధి ..



**చంద్రగిరి, జనవరి 10 ప్రభాతవార్త:** పదేళ్ళుగా పడకేసిన చంద్రగిరి నియోజకవర్గ పురోభివృద్ధి కేవలం 6 మాసాలలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నట్లు ఎంఎల్‌ఏ పులివర్తి నాని తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పార్టీలకతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణెదల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సంపూర్ణ సహాయ సహకారాలతో చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని అన్నారు. మండల సర్వసభ్య సమావేశాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక సుహృద్భావ వాతావరణంలో సమస్యలపై చర్చించుకునే విధంగా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలన్నారు. పంచాయతీల వారీగా ప్రజాప్రతినిధులు తమ సమస్యలను తెలియజేస్తే దశలవారీగా మూడు నుండి ఆరు మాసాలలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ శేఖర్, తహశీల్దార్ శివసుబ్బరామయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, వివిధ విభాగాల మండల స్థాయి అధికారులు, తదితరులు పాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**పుత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్త్రీ సాధికార సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా కాలేజీలో ఆవరణలోవివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు మెహిందీ, రంగోలి పోటీలు, శుక్రవారం గొబ్బెమ్మ పూజ, భోగి మంటలు, ఫ్యాన్సీ డ్రెస్, కోలాటం తదితర పోటీలు నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది హిందు సంస్కృతిని ప్రతిబింబించే వస్త్రాలను ధరించి కాలేజీలో సందడి చేశారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ హిందువుల సంస్కృతి, సంప్రదాయాల కలయికే సంక్రాంతి పండుగ అని పేర్కొన్నారు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు టి.నరసింహులు తన తాతగారైన రామయ్య జ్ఞాపకార్థం కాలేజీలోని తాత్కాలిక సిబ్బంది ఎనిమిది మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్త్రీ సాధికార సంస్థ కన్వీనర్ డాక్టర్‌కందేరిశ్రీదేవి, వైస్‌ప్రిన్సిపల్స్ డాక్టర్ కోటేశ్వరయ్య, వి.వీరయ్య, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సన్మార్గంలో సంపాదన ప్రశాంతతను ఇస్తుంది.

ఇస్లాం మతంలో వడ్డీ నిషేధం

శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త

మనిషి బతకటానికి సన్మార్గంలో సంపాదన ప్రశాంతతను సుఖాన్ని ఇస్తుందని అడ్డదారిలో సంపాదన మనిషిని పతనానికి దారి తీస్తుందని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత హితవు చెబుతూ మానవుడు తన జీవిత రహస్యాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం మనం జీవిస్తున్న జీవనం తాత్కాలికం అన్నారు. శాశ్వత జీవితం మరణం తరువాతిది అన్నారు. ఇస్లాం మతంలో వడ్డీ తీసుకోవటం ఇవ్వటం నిషిద్ధమన్నారు. అంతేకాక బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే దానిపై వచ్చే సంపాదన కూడా నిషిద్ధమన్నారు. అలాంటి సంపాదనను బాధల్లో ఉన్న మన బంధువులకు ఇచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం ఒంగోలులో జరుగుతున్న ఇజితిమాకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# గూడూరు డివిజన్

## ఘనంగా జరిగిన యువ దినోత్సవ వేడుకలు

గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త




స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం యువ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 11వ తేదీ నుండి కళాశాలకు వరుసగా సెలవులు రావడంతో 12వ తేదీ నిర్వహించాల్సి న కార్యక్రమాన్ని ముందస్తుగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి వందన సమర్పణ చేశారు. ప్రిన్సి పాల్ డాక్టర్ కే. శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో మేధస్సు సమానంగా ఉంటుందని అయితే దానిని సక్రమంగా ఉపయోగించాల్సి నటువంటి బాధ్యత ప్రతి ఒక్కరులో ఉండాలని స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్ మాట్లాడుతూ విద్యతోనే జ్ఞాన సముపార్జన సాధ్యమని, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. అధ్యాపకులు శ్రీధర్ శర్మ, కే. రవిరాజు, డాక్టర్ పీర కుమార్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త



ఏపి మున్సి పల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు శుక్రవారం ఎపి మున్సి పల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణం గా మరణించిన లేదా ప్రమాదంలో మరణిం చిన మున్సి పల్ కార్మికునికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సి పల్ కార్మికులు మరణించిన వారి కుటుంబంలో ఒకరికి పని ఇవ్వాలన్నారు. ఎన్ఎంఆర్ కార్మికునికి, ఇంజనీరింగ్ కార్మికులకు, డ్రైవర్స్ కి బదిలీ కార్మికునికి, పార్కులో పనిచేస్తున్న కార్మికులకు జిఓఎంఎస్ నెం. 36 వర్తింపచేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

వెంకటగిరి, జనవరి 10, ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటగిరి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు వైకుంఠ ద్వారం నుండి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. కర్ణ కమ్మ వీధిలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని పరిమళ పుష్పాలతో అలంకరిం చారు. భక్తులు దర్శించుకుని పూజలు నిర్వ హించారు. తూర్పు వీధిలోని కళ్యాణ వెంక టేశ్వర స్వామి ఆలయంలో కూడా ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎన్‌బీకేఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

కోట, జనవరి 10 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టిలో ఆఖరి సంవత్సరం చదువుతున్న సిఎస్‌సి, ఐటి, ఎఐడిఎస్, ఇసిఇ, విద్యార్దులకు బెంగుళూరుకు చెందిన లూమేన్ టెక్నాలజీ కంపెనీ వారు వర్చువల్ విధానంలో ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించారు. దీనిలో ఎంపికైన విద్యార్దులకు హ్యాక్స్‌థాన్ విధానంలో రెండువ రౌండును నిర్వహించారు. అందులో వీరికి టిక్నికల్ మరియు హెచ్ రౌండులను నిర్వహించి ఐదు మంది విద్యార్దులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్దులకు వార్షిక వేతనం రూ 7లక్షలు ఇవ్వడం జరుగుతుందని ప్రాంగణాల ఎంపికల అధికారి డాక్టర్. ఎన్. కింషదర్ తెలిపారు. ఎంపికైన అనిల్ కుమార్, అంకిత. రాజేశ్వరీ, నవంత్, బార్గవ్‌లను కళాశాల డైరెక్టర్, డాక్టర్, వి. విజయకుమార్ రెడ్డి అభినందించారు. అధిక వేతనంలో ఉద్యోగాలు రావడంతో చాల సంతోషంగా ఉందన్నారు.

## సముద్రంలో గల్లంతైన విద్యార్థి లోకేష్ మృతదేహం లభ్యం

వాకాడు, జనవరి 10, ప్రభాతవార్త

వాకాడు మండలం తూపిలిపాలెం సముద్రంలో గురువారం గల్లంతైన ఇద్దరు విద్యార్థుల్లో లోకేష్ (18) అనే విద్యార్థి మృతదేహం తూపిలిపాలెం ఊరు చివర సముద్రం ఒడ్డున లభించింది. కాగా చిట్టమూరు మండలం కొక్కు పాలెం గ్రామానికి చెందిన భాను ప్రకాష్ (17) మృతదేహం లభ్యం కాకపోవడంతో మెరైన్ పోలీసులు, వాకాడు పోలీసులు, స్థానిక మత్స్యకారులు గజ ఈతగాళ్ళు గాలింపు చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం తూపిలి పాలెం ఊరు చివర సముద్రం ఒడ్డున లోకేష్ మృతదేహం లభించింది.

## మున్సిపాలిటీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించండి

### చైర్ పర్సన్‌కు కౌన్సిలర్ శంకరయ్య విజ్ఞప్తి

వెంకటగిరి, జనవరి 10, ప్రభాతవార్త



ఖాళీగా ఉన్న మున్సి పాలిటీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే ఆదాయం వస్తుందని 14 వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య చైర్పర్సన్ నక్క భానుప్రియ అక్క విజ్ఞప్తి చేశారు. 14 వ వార్డులో నిరుపయోగంగా ఉన్న స్లాటర్ హౌసను బాగు చేసి ఉపయోగాలకు తీసుకురావాలని కోరారు. నిరుప యోగంగా వలన కూరగాయలు మార్కెట్ను బాగు చేసి బాడుకి ఇవ్వాలని కోరారు. మున్సి పాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ లో కొన్ని గదులు ఖాళీగా ఉన్నాయని వాటిని కోరారు. మున్సి పాలిటీలో ఉన్న స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.

## ఆదిశంకర విద్యా సంస్థల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త



ఆదిశంకర విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు నాడు గ్రామీణ ప్రాంతాల్లో ఏ విధమైనటువంటి సంబరాలు ఉంటాయో అనగా భోగి మంటలు, రంగవల్లిలు, పొంగళ్ళు గొబ్బెమ్మలు, మొదలగు కార్యక్ర మాలు నిర్వహించారు. మరియు విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు కబడ్డీ పోటీలు, గాలిపటాలు ఎగురవేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సి పాల్ డాక్టర్ వేణుమాధవ్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎం. రాజయ్య డాక్టర్ కె. ధనుంజయ ఏవో జె. రామయ్య, అన్ని విభాగాల అధిపతులు బోధన, బోధనేతర సిబ్బందిని పాల్గొని విజయవంతం చేశారు.

## ఆఖరి మజిలీలో సౌకర్యం వంతంగా ...

కోట, జనవరి 10 ప్రభాతవార్త



గూడూరు శాసన సభ్యులు డాక్టర్, పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో కోటలో ప్రారంభించిన శుభోదయం.. కోట పట్టణం కార్యక్రమం విజయవంతం కొనసాగుతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్, జలీల్ ఆహ్మద్ చెప్పారు. శుక్రవారం స్మశానవాటిక ( స్వర్గదామం )ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించడం రోడ్డును చదును చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని జలీల్ ఆహ్మద్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో 15 ఆర్దిక సంఘం నిధులతో ఈ పనులు చేయడం జరుగుతోందన్నారు. రూ 6లక్షలతో సిసి రోడ్ల పనులు శర వేగంగా పూర్తి చేయడం జరుగుతోందన్నారు. ఎంపిటిసి సభ్యులు డి. సురేష్. నాయబ్ రసూల్, తదితరులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

బాలాయపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. సిద్ధగుంట గ్రామం వద్ద ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం నుండి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రమణ్య రాముల వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కూడా ముక్కోటి ఏకాదశి పూజ నిర్వహించారు.

## వాకాడులో వైకుంఠ ఏకాదశి వేడుకలు

వాకాడు, జనవరి 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొండూరు పాలెం, బాలి రెడ్డి పాలెం, వాకాడు, తూపిలి పాలెం గ్రామాలలోని శుక్ర వారం వైష్ణవ ఆలయాలలో వైకుంఠ ఏకాదశి ద్వారా దర్శనం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వాకాడు లోని అలఘునాద స్వామి దేవాలయం, కొండూరు పాలెం గ్రామంలో పద్మావతి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, బాలి రెడ్డి పాలెం గ్రామంలో శ్రీ పట్టాభి, తూపిలి పాలెం గ్రామంలోని రామాలయం దేవాలయంలోని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, కొండూరు పాలెం పద్మావతి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని ఆలయ ధర్మకర్త సన్నా రెడ్డి చంద్రభూషణ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలుతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బాలిరెడ్డిపాలెం గ్రామంలోని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా పూజలు అభిషేకాలు చేపట్టారు. వైష్ణవ ఆలయాలలో విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యామానంగా వెలిగిపోయాయి.

## కోడి పందేలు ఆడితే కఠిన చర్యలు: సిఐ

కోట, జనవరి 10 ప్రభాతవార్త

వాకాడు సర్కిల్‌లో ఎక్కడైనా కోడిపందేలు, జూదమాడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని వాకాడు సిఐ హెస్సె న్‌బాష పేర్కొన్నారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లా డారు. సంక్రాతి పండగ రోజుల్లో సంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుం డా సంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సిఐ సూచించారు. పందేల జూదరులు, కోడి కత్తుల తయా రీదారులు, జూద నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కోడి పందేలు, జూదమాడినా సంబం ధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100.112 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాని సిఐ కోరారు.

## కోటలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

కోట, జనవరి 10 ప్రభాతవార్త



కోట మండలంలోని గూడలి, కోట, విద్యానగర్, చిట్టేడు, ఊనుగుంటపాళెం, కొత్తపట్నం, కొత్తపాళెం, తిన్నెలపూడి, తదితర గ్రామాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాధశి సందర్భంగా ఆలయాలల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు గనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి మంగల వాయిద్య సేవ, 3.30 గంటలకు సుప్రభాతం, ప్రాతం కాలం పూజలు ,4.30కు మహా మంగళహరతి సేవలు నిర్వహించారు. స్వామి వారి ఆలయ ముఖమండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్స వమూర్తులను ఉత్తర ద్వారం గుండా వెలుపలికి తీసుకొచ్చారు. శ్రీమహావిష్ణువు, మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనిమిచ్చారు. మొక్కలు చెల్లించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## డక్కిలి ఉపాధి హామీ పథకంలో అక్రమాలు

డక్కిలి, జనవరి 10 ప్రభాతవార్త;

డక్కిలి పంచాయితీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో అడుగడునా అక్రమాలు జరుగుతున్నట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పంచాయితీ పరిధిలో నరసనాయుడుపల్లి, కందలవారిపల్లి, డక్కిలి, అత్తలసిద్దవరం, వెంపటవారిపల్లి గ్రామాలు ఉన్నాయి. ఈగ్రామాల్లో పలు ఉపాధి హామీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అయితే ఉమ్మడి కూటమి పాలన ప్రారంభం కాగానే అప్పటి వరకు పని చేస్తున్న ఫీల్డ్‌అసిస్టెను తొలగించారు. అయితే కొత్తగా ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేయకుండానే అధికారులు అనామత్తుగా ఓ వ్యక్తి చేత మస్టర్లు, రోజువారి హాజరు ఉపాధి పనుల్లో వేయిస్తున్నట్లు ఆరోపణలు బాహటంగా వినవస్తున్నాయి. ఇక్కడ నుంచే అక్రమాలు ప్రారంభం అవుతున్నట్లు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. వాస్తవానికి ఫీల్డ్ అసిస్టెంట్ లేని పంచాయితీలో సీనియరు మేట్ లేదా టెక్నికల్ అసిస్టెంట్ పనులు కొలతలు, కూలీల హాజరు తీసుకోవాల్సి న నిభదనలు ఉన్నాయి. అయితే ఇవేమి పట్టించకోని ఉపాధి హామీ సిబ్బంది నిబంధనలు తుంగలో తొక్కి తమకు ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేగాక డక్కిలి పంచాయితీలో ఉన్న గిరిజనులకు జాబ్‌కార్డుదారులకు పనులు కల్పించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పనులకు రాకుండానే సొంత వ్యాపారాలు చేసుకుంటున్నవారు, ఈ పంచాయితీలో చెరువు పూడికతీత, ఫీడర్ చానల్ వంటి పలు పనులు జరుగుతున్నాయి. అయితే ప్రతి రోజు పనులకు రాకుండానే ఉన్న వ్యక్తుల పేరు మీద మస్టర్లు కంప్యూటీకరణ జరుగుతన్నట్లు విమర్శలు వస్తున్నాయి. డక్కిలిలో అక్రమార్కుల పాల్పడి అబాసపాలవుతున్నట్లు ఆరోపపణలు బలంగా వినవస్తున్నాయి. ఇకనైనా

## గ్రానైట్ క్వారీ మూసేయాలని రైతుల ధర్నా

కుప్పంరూరల్, జనవరి 10 ప్రభాతవార్త



మండలంలోని వానగుట్టపల్లి సమీపంలో ఉన్న గ్రానైట్ క్వారీని మూసేయాలని రైతులు, గ్రామస్తులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రానైట్ క్వారీ వ్యర్థాలతో సమీపంలోని పంట పొలాలు దెబ్బ తింటున్నాయన్నారు. తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి నిర్వహించే ఈ క్వారీలో రాళ్లను పగల గొట్టేందుకు చేపట్టే భారీ పేలుళ్ల ధాటికి తమ ఇళ్లు ధ్వంసమవుతున్నట్లు పేర్కొన్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నామని పంటలు సరిగ్గా పండడం లేదన్నారు. క్వారీ పేలుళ్ల ధాటికి బోరు బావులు సైతం పూడిపోతున్నాయన్నారు. తమ ప్రాంతాల్లో సుమారు 1200 అడుగుల లోతులో బోర్లు వేసినా నీటి జాడ లేదని పేర్కొన్నారు. ఈక్వారీతో జంపనూరు, తిమ్మాపురం, ఆవులనత్తం, వానగుట్టపల్లి గ్రామాల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమకు అధికార యంత్రాంగం న్యాయం చేయకుంటే ఆత్మహత్యలే శరణ్యమని పేర్కొన్నారు.

## రికార్డుల కోసం భక్తుల ప్రాణాలతో చెలగాటం

### బిసివై రామచంద్ర యాదవ్ ఆగ్రహం

పుంగనూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పాలకులు అవగాహన రాహిత్యంతో చేపట్టిన తప్పుడు విధానాల వల్ల అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోయారని తక్షణం టిటిడి పాలకమండలి రాజీనామా చేయాలని బీసీవై అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. ఆయన తిరుపతి తోకి సలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబీకులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనం రికార్డుల కోసం టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవోలు పాకులాడుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల మందికి దర్శనం చేయిస్తే తమ పేరు మీద రికార్డులు ఉంటాయనే ఉద్దేశంతోనే ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. 24 గంటల వ్యవధిలో లక్ష మందికి దర్శనం చేయించాలంటే ఒక్కో భక్తుడికి కనీసం అర సెకను కూడా దర్శన భాగ్యం కలగదని తెలిపారు. విఐపిల సేవలో తరిస్తూనే సామాన్య భక్తులకు పెద్ద పీఠ వేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

**టిటిడి ఛైర్మన్ చేసిన ప్రకటనే ఈ ఘటనకు కారణం**

వైకుంఠ ఏకాదశితో పాటు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలంటే టోకెన్లు ఉండాల్సిందేనని, టోకెన్లు లేకపోతే దర్శనం ఆశించవద్దని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు చేసిన ప్రకటనతోనే భక్తులు పెద్ద సంఖ్యలో టోకెన్ల కోసం బారులు తీరారని రామచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టోకెన్లు లేకపోతే తిరుమలకు వెళ్లలేమనే ఆందోళనతోనే భక్తులు ఒక రోజు ముందు నుంచే టోకెన్ల కోసం క్యూ లైన్లలోకి వచ్చారని తెలిపారు. సామాన్య భక్తులకు దర్శనం కోసం నిర్బంధ టోకెన్ల విధానం పెట్టడం సరికాదాన్నారు.

## గణనాధుని సన్నిధిలో దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి

కాణిపాకం, జనవరి 10 ప్రభాతవార్త:

రాష్ట్ర దేవాదాయ, ధర్మాయదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, మరియు కమీషనర్ సత్యనారాయణ శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కె. పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ. కృష్ణారెడ్డి, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాలాజి నాయుడు, అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

**దేవస్థానంలో ఆకస్మిక తనిఖీలు**





కాణిపాకం ఆలయ సందర్శనార్థం వచ్చిన రాష్ట్ర దేవాదాయ, ధర్మాయదాయ శాఖ ముఖ్య కార్యదర్శి కమీషనర్ సత్యనారాయణ దేవస్థానంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం అన్నదాన భవన్, వినాయకసదన్‌లో నూతనంగా నిర్మిస్తున్న వందగదులు, నూతన అన్నదాన భవన్ భవనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా కమీషనర్ అన్నదాన భవన్‌లో భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. అలాగే అన్నదాన భవన్‌లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత గురించి భక్తులను వాకబు చేస్తూ నాణ్యతపై కమీషనర్ సంతప్తి వ్యక్తం చేశారు. అలాగే వినాయకసదన్‌లో నూతనంగా నిర్మిస్తున్న వంద గదులను పరిశీలించారు. ఈగదుల పనులను వెంటనే పూర్తి చేసి భక్తులకు అందదుబాటులోకి తీసుకురావాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అలాగే ఇటీవల భక్తుల పట్ల ఆలయ ఉద్యోగి అసభ్యంగా ప్రవర్తించారనే విషయంగా లోకేష్‌కు వెళ్ళిన ఫిర్యాదు మేరకు ఉద్యోగి జారీ చేసిన టిక్కెట్‌ను కమీషనర్ సత్యనారాయణ పరిశీలించారు. ఆయన వెంట ఆలయ ఈఓ కె. పెంచట కిషోర్, ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ. కృష్ణారెడ్డి, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాలాజినాయుడు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కాదు..సమావేశాలు ఎందుకు..!

### -సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు

పలమనేరు, జనవరి 10, ప్రభాతవార్త:

మండలంలో సమస్యలు పరిష్కారం కాదు, అభివృద్ధి పనులకు ఆమోదం పొందినా ఆ పనులు చేపట్టనప్పుడు సర్వసభ్య సమావేశం ఎందుకని సర్పంచులు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రతి నెల జరిగే సర్వసభ్య సమావేశంలో భాగంగా శుక్రవారం ఎం. పి. డి. ఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అయితే గత నెల 16న జరిగిన సర్వసభ్య సమావేశంలో తీర్మానించిన విషయాలను అమలు చేయకనే నేడు సర్వసభ్య సమావేశం ఎలా నిర్వహిస్తారని సర్పంచులు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎం. పి. పి రోజా, సూపరిండెంట్ యశోదలకు వినతిపత్రం సమర్పించి సమావేశాన్ని బహిష్కరించారు. ఈ మేరకు కార్యాలయం వద్ద వారు నిరసన వ్యక్తం చేవారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇన్నునాధన్, జెడ్. పి. టి. సి మల్లికా, వైస్ ఎం. పి. పి జయశ్రీ, గజేంద్ర బాబు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ప్రత్యేక పూజలు

పూతలపట్టు, జనవరి 10, ప్రభాతవార్త : మండల పరిధిలో కమ్మ గుట్టపల్లిలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముఖ్య అతిథిగా విజయం సంస్థ తేజ మూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సామాన్య భక్తులకు సకల సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు చేపడుతుంది. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుంటూరు మురళి మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విశిష్టత పురాతన శ్రీ ఆంజనేయస్వామి గుడి ఉండేది 20 సంవత్సరాలు క్రితం నిర్మించిన పురాతన ఆలయానికి పక్కనే ఆలయం స్థలంలో జెసిబి తవ్వకాలతో శిధిల విగ్రహం బయటపడ్డాయి. కమగుటపల్లి గ్రామస్తులు చూసి శ్రీలక్ష్మి నరసింహస్వామి విగ్రహం తెలుసుకొని కొంతమంది దాతలు సహకారంతో నూతన ఆలయం నిర్మాణం చేపట్టారు.

## పసిడి శేషవాహనంపై స్వామి

## యాళీ వాహనంపై అమ్మవారు దర్శనం

శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్వామి వారు పసిడి శేష వాహనంపై, అమ్మవారు బంగారు యాళీవాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేకత చోటు చేసుకుంది. ఆలయ ఇఓ టి. బాపిరెడ్డి ఆదేశాలతో సిబ్బంది వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు. పండగలకు నిలయమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఒక్కొక్క ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సంక్రాంతి పండగకు ముందు వచ్చే ఆరుద్రనక్షత్రంలో స్వామికి వేడి నీళ్ళ అభిషేకాలు, ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రధానమైనది. ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి శుక్రవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జాము నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. కర్నాటక, తమిళనాడు,

## తుమ్మలగుంట వెంకన్న ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం

### వైకుంఠ దర్శనానికి పోటెత్తిన భక్తులు

### -ప్రత్యేక పూజలతో తెరచుకున్న సప్త ద్వారాలు

తిరుపతిరూరల్, జనవరి 10 ప్రభాతవార్త:



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తుమ్మలగుంట శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ భక్తులతో కిక్కిరిసిపోయింది. శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ఆగమోక్తంగా ప్రత్యేకంగా పూజలు చేసి, భక్తులకు శుక్రవారం వేకువ ఝూమున నుంచే శ్రీకల్యాణ వెంకన్న ఆలయ దర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశినాడు శ్రీవారిని దర్శిస్తే సకల శుభాలు జరుగుతాయనే నమ్మకంతో భక్తులు శ్రీవారి, విష్ణు ఆలయాలను దర్శిస్తారు. ఆలయంలో వైకుంఠ ద్వారా దర్శనాన్ని దర్శనాన్ని సుగంధభరిత పుష్పాలు, పరిమళభరిత పత్రాలతో అలంకరించారు. వైకుంఠ ఏకాదశినాడు దాదాపు 70వేల మంది భక్తులు శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. కళాకారుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## వాయులింగేశ్వరుని సేవకు తరలిన ప్రజా ప్రతినిధులు

శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా కదలి తరంగాల్లా ప్రజా ప్రతినిధులు కదలి వచ్చారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి ఆలయానికి అతిథుల తాకిడి పెరిగింది. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతాలను ఆలయ ఇఓ టి. బాపిరెడ్డి ఆదేశాలతో ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పిఆర్ఓ రవి, ఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్సె పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, ఎఇఓ లోకేష్‌రెడ్డిలు పర్యవేక్షించారు. ఆలయానికి వచ్చిన నందమూరి రామకృష్ణ కుటుంబసభ్యులతో హాజరయ్యారు. శాసనసభ్యుల్లో పాలకొండకు చెందిన శాసనసభ్యుడు నిమ్మకల్ జయకృష్ణ, విశాఖ దక్షిణానికి చెందిన ఎంఎల్ఏ వంశీకృష్ణయాదవ్, ఎర్రగొండపాళెం శాసనసభ్యుడు చంద్రశేఖర్, ఎంఎల్‌సి వేపాడ చిరంజీవి, తెలంగాణాకు చెందిన రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు స్వామి అమ్మవార్ల సేవల్లో పాల్గొన్నారు. వీరికి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలకగా ఆయా పార్టీలకు చెందిన వారికి తెలుగుదేశం తరఫున మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్యానాయుడు, జనసేన తరఫున హాజరైన శాసనసభ్యునికి ఆలయ పిఆర్ఓ రవి, వైకాపా పార్టీ తరఫున షేక్ సిరాజ్‌బాషాలు స్వాగతం పలికారు.